


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 167 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 21 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥


VOLUME :1 ISSUE :167 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 21 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఆ రోజు త్వరలోనే వస్తుంది

## ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఏకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా

- మిగతా 2లో



# భారత్ తో సంబంధాల్లో కొత్త మలుపు

### వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

- ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్
- ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం
- త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను ప్రారంభించనున్న భారత్

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు అన్ని రకాల వీసాల మంజూరు సేవలను పునఃప్రారం భిం చింది. గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపో యిన ఈ సేవలు

- మిగతా 2లో



# చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

- లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన
- శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోపణ
- చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్
- జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కలేదని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు.

- మిగతా 2లో



# 15 ఏళ్ల సమయమిచ్చినా మీరేం చేయలేరు..

## నాకు 5 నిమిషాలు ఇచ్చే దమ్ముందా?

- మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారన్న రాజాసింగ్
- ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని సవాల్
- ఒవైసీ సోదరులపై రాజాసింగ్ ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:మజ్లిస్ పార్టీ, ఒవైసీ సోదరులపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు 15 నిమిషాలు అడిగారు, కానీ నాకు ఐదు నిమిషాల

- మిగతా 2లో

# దర్యాప్తు చేతకాకపోతే సీబీఐకి ఇస్తామని వార్నింగ్

- అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు
- పోలీసుల తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం
- నిందితుడితో కుమ్మక్కు అయ్యారంటూ మండిపడ్డ సీజేఐ ధర్మాసనం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో పోలీసులు ఈ కేసు విషయంలో వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటయ్యారు అనే రీతిలో వ్యవహరించారని మండిపడింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

- మిగతా 2లో



# ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో ఉద్రిక్తత...

### చొక్కాలు విప్పి నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు



- భారత్ మండపంలో ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళన
- చొక్కాలు విప్పి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు
- నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు
- నిరసనకారులను అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది
- ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసుల వెల్లడి

ఢిల్లీలోని భారత్ మండపంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కలకలం సృష్టించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' జరుగుతున్న సమయంలో, కొందరు కార్యకర్తలు హఠాత్తుగా చొక్కాలు విప్పి ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సదస్సులో కొద్దిసేపు గందరగోళం నెలకొంది.

- మిగతా 2లో



# వైఎస్ జగన్‌ను కలిసిన ప్రముఖ నటుడు బ్రహ్మానందం

- గన్నవరం విమానాశ్రయంలో జగన్ తో సినీ నటుడు బ్రహ్మానందం
- గన్నవరం విమానాశ్రయంలో ఒకరికొకరు తారసపడ్డ జగన్, బ్రహ్మానందం
- ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్న వైనం
- గన్నవరం నుంచి బెంగళూరుకు వెళ్లిపోయిన జగన్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం కలిశారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. బెంగళూరుకు వెళ్లేందుకు జగన్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒక పని మీద గన్నవరం చేరుకున్న బ్రహ్మానందం ఎయిర్ పోర్టులోనే ఉన్నారు. ఇద్దరూ

- మిగతా 2లో

# దేవుడి ఫొటోతో నిరసన.. కఠిన చర్యలు తీసుకోవాలి

పెన్ పవర్ డెస్క్:ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను ప్రదర్శించడాన్ని కూటమి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఛైర్మన్ ఛాంబర్ వద్ద మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఎన్డీఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వైకాపా చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, రామానాయుడు, కొల్లు రవీంద్ర, కూటమి ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. హిందు మతాన్ని అవమానించారని ఛైర్మన్‌కు మంత్రులు తెలిపారు. ఇలాంటి చర్యను ఛైర్మన్ ఎలా అంగీకరిస్తారని నిలదీశారు. వైకాపా చేసింది తప్పేనని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైకాపా సభ్యులను పిలిచి మాట్లాడతానని

- మిగతా 2లో



# యుద్ధానికి అంటూ వస్తే.. అమెరికాను వదిలేదే లేదు



## ఇరాన్ వార్నింగ్

పెన్ పవర్ డెస్క్:మేం ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోం.. యుద్ధాన్ని ఎప్పుడూ ప్రారంభిం చం.. అంతర్జాతీయ చట్టాలను అతిక్రమిస్తే ఊరుకోం..ఆత్మరక్షణ హక్కు మాకు ఉంది.. యుద్ధం అంటూ వస్తే మాత్రం వదిలిపెట్టమని ఇరాన్ మరోసారి అమెరికాకు వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ పై అమెరికా ప్రత్యక్ష సైనిక చర్య కు దిగుతుందని, ఏ క్షణాన్నైనా యుద్ధం వచ్చే అవకాశాలున్నాయని వస్తున్న వార్తల క్రమంలో ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ శాశ్వత ప్రతినిధి అమీర్ సయీద్ ఇరవానీ తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# భారత పరిశోధనా పితామహుడు

శాంతి స్వరూప్ భట్నాగర్ (ఫిబ్రవరి 21, 1894 ? జనవరి 1, 1955) గురించి తెలియని వారుండరు. భారతదేశం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడు భట్నాగర్. భట్నాగర్ ను భారత పరిశోధన శాలల పితామహుడిగా అభివర్ణిస్తారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ప్రథమ డైరెక్టర్. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (జఉఅ) తొలి మొదటి ఛైర్మన్. దేశంలో మొత్తం 12 పరిశోధన శాలలను ఆయన స్థాపించాడు. ఆయన జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం స్థాపించింది. శాంతి స్వ రూప్ భట్నాగర్ బ్రిటిష్ ఇండియా లోని పంజాబ్ ప్రాంతంలోని, ఇప్పటి పాకిస్తాన్లో ఉన్న షాపూర్లో, హిందూ కాయస్థ కుటుంబంలో 1894 ఫిబ్రవ రి 21న భట్నాగర్ జన్మించాడు. చిన్ననాటి నుండి సాహిత్యమన్నా, విజ్ఞాన శాస్త్రమన్నా విపరీతమైన ఆసక్తిని పెంచు కున్నాడు. కవిత్వం లో మంచి ప్రవేశ ముండేది. బాల్యం నుండే బొమ్మలు, యంత్ర పరికరా లు చేయటంలో ఆసక్తి కనబరిచేవాడు. తన ప్రాథమిక విద్యను దయానంద్ ఆంగ్లో-వేద ఉన్నత పాఠశాల, సికింద్రా బాద్ (బులంద్ షహర్ ) నుండి పూర్తి చేశాడు. 1911లో లాహోర్ లోని కొత్తగా స్థాపించ బడిన దయాల్ సింగ్ కాలేజీలో చేరాడు. భట్నాగర్ 1913లో పంజాబ్ విశ్వ విద్యాలయం ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణుడ య్యాడు. ఫోర్మాన్ క్రిస్టియన్ కళాశాలలో చేరాడు. 1916లో భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. విదే శాల్లో చదువుకోవడానికి దయాళ్ సింగ్ కాలేజ్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్ పొంది, యూనివర్సిటీ కాలేజ్ లండన్లో 1921 లో సైన్స్లో డాక్టరే ట్ పొందాడు. భారతదేశానికి తిరిగి వచ్చి, కొత్తగా స్థాపించ బడిన బనా రస్ హిందూ విశ్వవిద్యాలయం లో రసాయన శాస్త్ర ప్రొఫెసర్గా చేరా డు. తర్వాత విశ్వ విద్యాలయం లోని ఫిజికల్ కెమిస్ట్రీ ప్రొఫెసర్, యూనివర్సిటీ కెమికల్ లాబొరే టరీస్ డైరెక్టర్గా లాహోర్కు మారాడు. మాగ్నెటోకెమిస్ట్రీ, ఫిజికల్ కెమిస్ట్రీ ఆఫ్ ఎమల్షన్ రంగాలలో పరిశోధనతో పాటు, అప్లైడ్ కెమిస్ట్రీ లో కూడా గణనీయమైన కృషి చేసాడు. రావల్పిండి ప్రాంతంలో ఒక బ్రిటిష్ కంపెనీ చమురు అన్వేషణా కార్యక్రమం చేపట్టిన రోజుల్లో ఒక సమస్య ఎదురైంది. చమురు ఉన్న ప్రాంతం బురదమయంగా ఉండేది. పైగా డ్రిల్ చేసిన బురద ఉప్పు నీటితో కలిసి గట్టిగా రాయిలాగా మారి, డ్రిల్లింగ్ కు అంతరాయం కలిగించేది. ఒక దశలో పనిపూర్తిగా ఆగిపోయేది. అపుడు కంపెనీవారు భట్నాగర్ ను సలహా కోరారు. భట్నాగర్ ఈ సమస్యను కూలం కషంగా పరిశీలించి అతిసులభ మైన, చవకైన పరిష్కారాన్ని సూచించాడు. డ్రిల్ చేసిన బురదకు జిగురు కలపమని సలహా ఇచ్చా డు. జిగురు కలిపిన బురదకు స్నిగ్ధత తక్కువై గట్టిపడకుండా ఉండటంతో బ్రిటీష్ కంపెనీ కొన్ని లక్షల రూపాయల నష్టం నుండి బయట పడింది. వెంటనే కంపెనీ వారు ఆయనకు లక్షాయాభై వేల రూపాయలు బహుకరించారు. ఆ సొమ్మును లాహ్పూరు యూనివర్శిటీకి చమురు పరిశోధనల కోసం విరాళంగా ఇచ్చాడు. భట్నాగర్ చమురు పరిశోధనా భివృద్ధికి ఎంతో కృషి చేశాడు. మైనాన్ని వాసన లేకుండా ఎలా రూపొందించాలో ఆయన తెలియ చేశాడు. కిరోసిన్ ను శుద్ధి చేయ డం, వెలుగును ఎక్కువ చేయటం, ఆదా చేయడం గురించి భట్నాగర్ విలువైన సమాచారాన్ని అందించా డు. పెట్రోలియం నుండి విడుదల య్యే వ్యర్థ పదార్థాలను చమురు పరిశ్రమలో ఎలా ఉపయోగించాలో పరిశోధించాడు. ఆయన ఊఎఖీ కు డైరెక్టరయ్యాడు. వ్యర్థ పదార్థాల నుండి ప్లాస్టిక్స్ చేయడం, రబ్బరు వస్తువులను రూపొందించడం వంటి పరిశోధనలను ముమ్మరం చేశాడు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ స్వయం ప్రతిపత్తి సంస్థగా, 28 సెప్టెంబర్ 1942న అమలులోకి వచ్చింది. 1943లో ఆయనను ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎన్ను కున్నారు. శాంతి స్వరూప్ భట్నాగర్... హోమీ జహంగీర్ భాభా, ప్రశాంత చంద్ర మహలనోబిస్, విక్రమ్ సారాభాయ్ తదితరులతో పాటు భారతదేశ స్వాతంత్ర్యానంతర శాస్త్ర సాంకేతి క మౌలిక సదుపాయాలు, విధానా ల నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించాడు. విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా మరియు ప్రభుత్వ విద్యా సలహాదారుగా కూడా పని చేశాడు. నేషనల్ రీసెర్చ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్థాపనలో అతను కీలక పాత్ర పోషించి, దేశంలో ఇండస్ట్రి యల్ రీసెర్చ్ అసోసియేషన్ ఉద్యమానికి నాంది పలికాడు. భట్నాగర్ భారత దేశములో వివిధ ప్రాంతాలలో...సెంట్రల్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నలాజికల్ ఇన్స్టిట్యూట్ మైసూర్ , నేషనల్ కెమికల్ లాబొరేటరీ పూణే , నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ న్యూఢిల్లీ , నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ జంషెడ్పూర్ , సెంట్రల్ ఫ్యూయల్ ఇన్స్టిట్యూట్ ధన్బాద్ వంటి మొత్తం 12 జాతీయ ప్రయోగ శాలలను స్థాపించాడు. నెహ్రూ హయాంలో ప్రభుత్వం నుండి నిధులను సమకూర్చి చమురు పరిశోధనా వనరులను అభివృద్ధి చేశాడు. దేశంలో చమురు వనరు లు, చమురు నిక్షేప స్థావరాలు, అణుఖనిజ పరిశ్రమలు అభివృద్ధి చెందాయంటే అది భట్నాగర్ కృషే ప్రధాన కారణం. భట్నాగర్ 1955 జనవరి 1వ తేదీన మరణించాడు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో శాస్త్ర వేత్తలు కనబరిచిన ప్రతిభకు నిదర్శనంగా, ఆయా రంగాలకు వారు అందించిన సేవలకు గుర్తింపు గా ప్రతి ఏటా ఇచ్చే శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులు భారత శాస్త్ర రంగంలో అత్యున్నతమైనదిగా పరిగణిస్తారు. ఈ పురస్కారం మొదటి సారి 1958 లో యివ్వబడి నది. 45 సంవత్సరాల వయసు వరకు, శాస్త్ర మరియు సాంకేతిక రంగాలలో పరిశోధన చేస్తూ ఉంటే ఈ పురస్కారానికి అర్హత పొందు తాడు. ఈ పురస్కారం ఒక పతకం, నగదు బహుమతి 5 లక్షలు అందజేయ బడుతుంది. అదనంగా ఆ పురస్కార గ్రహీత 65 వ సంవత్సరం వరకు ప్రతీ నెలా రూ. 15,000 అందజేయ బడుతుంది.

# ఆ రోజు త్వరలోనే వస్తుంది

- మొదటి పేజి తరువాయి

మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్గా మారుతుందని తెలిపారు.పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

# ఢిల్లీ ఏఐ సమ్మిట్లో ఉద్రిక్తత...

నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కార్యకర్తలు నిరసనకు దిగారు. 'పీఎం ఈజ్ కాంప్రమైజ్డ్' అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ, సమ్మిట్ బోర్డు ముందు నిలబడి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి, ఆందోళనకారులను బలవంతంగా బయటకు పంపించి, అదుపులోకి తీసుకున్నారు. వారిని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్న ఈ ఉన్నతస్థాయి సదస్సులో భద్రతను దాటుకుని కార్యకర్తలు ఎలా లోపలికి వచ్చారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ నిరసనకు సంబంధించిన వీడియోలను యూత్ కాంగ్రెస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తులకే ప్రాధాన్యత ఇస్తోందని యూత్ కాంగ్రెస్ ఒక ప్రకటనలో ఆరోపించింది.

ఈ ఘటన తర్వాత భారత్ మండపం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, ఈ సదస్సును రాహుల్ గాంధీ గతంలోనే ఒక 'ప్రచార కార్యక్రమం'గా విమర్శించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ వేదికపై ఇలాంటి నిరసనలు సరికాదని అధికార పార్టీ నేతలు విమర్శించగా, ఇది తమ నిరసన తెలిపే హక్కు అని విపక్ష నేతలు సమర్థించుకున్నారు.

# దర్యాప్తు చేతకాకపోతే సీబీఐకి ఇస్తామని వార్నింగ్

- మొదటి పేజి తరువాయి

నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. నాటి దర్యాప్తులో పోలీసుల వైఖరిని ఎండగట్టింది. "నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారు?" అని ధర్మాసనం నిలదీసింది.

**డిఫాల్ట్ బెయిల్ కుట్ర..**

నాడు వైసీపీ ఎమ్మెల్సీకి బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు చేయడంలో జాప్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కు అయ్యారని ఇది స్పష్టం చేస్తోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. "మీకు దర్యాప్తు చేయడం చేతకాకపోతే చెప్పండి.. కేసును సీబీఐకి అప్పగిస్తాం" అని ఘాటుగా హెచ్చరించింది.

ప్రస్తుత ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం

గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంపైనా కోర్టు ప్రశ్నలు సంధించింది. "నాడు తప్పు చేసిన పోలీసు అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? బాధ్యులైన వారిని ఎందుకు వదిలేశారు?" అని నిలదీసింది.

**'డెడ్లైన్' ఆదేశాలు..**

నవంబర్ 18 లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేయాలని, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని, జాప్యానికి తావులేకుండా రోజువారీ ప్రాతిపదికన విచారణ సాగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో హైకోర్టు జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# దేవుడి ఫొటోతో నిరసన.. కఠిన చర్యలు తీసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

ఛైర్మన్ తెలిపారు. బహిరంగ క్షమాపణలు చెప్పించి లెంపలేసు కునేలా చేయాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు.

**హిందువుల మనోభావాలు దెబ్బతీశారు.. పయ్యావుల**

చట్టసభ సాక్షిగా వైకాపా సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. హిందూ మతాన్ని రెచ్చగొట్టేలా వైకాపా ప్రవర్తించిందని మండిపడ్డారు. హద్దులు దాటి ప్రవర్తించి దేవదేవుడు పట్ల మహాపచారానికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ఎంతో కలచివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగటం తగదన్నారు. సంయమనం పాటించే కొద్దీ రెచ్చగొడుతున్నారని.. హిందువుల పట్ల వైకాపా విధానం ఇదేనా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని జగన్ చెప్తున్నారా..? అని ప్రశ్నించారు. హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు విషయాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు.

**జగన్ డైరెక్షన్లోనే.. కందుల దుర్గేష్**

జగన్ డైరెక్షన్లోనే వైకాపా ఎమ్మెల్సీలు స్వామి వారిని తీవ్రంగా అవమానించారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. జనసేన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని ధ్వజమెత్తారు.

జగన్ క్షమాపణలు చెప్పాలి.. సోము వీర్రాజు

జాతి క్షమించరాని నేరానికి వైకాపా సభ్యులు, జగన్ పాల్పడ్డారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు దుయ్యబట్టారు. సభ వాయిదా పడగానే వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్లకార్డులతో పాటు విసిరేసి వెళ్లారని ఆయన ఆరోపించారు. భారతజాతికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామి అంటే ఇంత చులకన భావమేంటని మండిపడ్డారు.

# యుద్ధానికి అంటూ వస్తే.. అమెరికాను వదిలేదే లేదు

- మొదటి పేజి తరువాయి

ఎప్పుడూ యుద్ధం కోరుకోదు, యుద్ధాన్ని ఎప్పుడూ ప్రారంభించదు, అమెరికా సైనిక చర్యకు గనక దిగితే మాత్రం అమెరికాను ధీటుగా ఎదుర్కొంటామని ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కు రాసిన లేఖలో తెలిపారు. ఇరాన్ పై దాడి చేస్తామని అమెరికా పదే పదే బెదిరిస్తోంది.. డియోగో గార్సియా సైనిక స్థావరం నుంచి దాడికి సిద్దమవుతోంది. ఇది ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే, ఈ చర్యలు ఆ ప్రాంతాన్ని సంక్షోభంలో పడేస్తాయని ఇరవానీ అన్నారు. ఇరాన్ పై అమెరికా పదే పదే బెదిరింపులకు పాల్పడుతోంది.. ఇటీవల అమెరికాతో ఒప్పందం చేసుకోకపోతే దాడి చేస్తామని ట్రంప్ బహిరంగంగానే బెదిరించారు. డియోగో గార్సియా, ఫెయిర్ పోర్టు ఎయిర్ ఫీల్డ్ ను ఉపయోగించే అవసరం వస్తుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఇరవానీ అన్నారు.

అమెరికా సైనిక దురాక్రమణకు దిగితే ఐక్యరాజ్య సమితి చార్టర్ లోని ఆర్టికల్ 51 ప్రకారం ఆత్మరక్షణకు అమెరికాను ధీటుగా ఎదుర్కొంటాం.. మరీ విధ్వంసానికి దిగితే అమెరికాను వదిలిపెట్టమని ఇరవానీ హెచ్చరించారు. అటు అమెరికా, ఇటు ఇరాన్ వరుస బెదిరింపు స్టేట్ మెంట్లతో త్వరలో ఇరాన్ పై అమెరికా సైనిక చర్యకు దిగుతుందా? అన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

## భారత్ తో సంబంధాల్లో
# కొత్త మలుపు

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి.

బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో వీసా సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో కూడా బంగ్లాదేశ్ నుంచి భారత్ కు వీసాలు జారీ చేసే సేవలు మళ్లీ మొదలవుతాయని బంగ్లాలోని భారత రాయబార కార్యాలయం అధికారి అనిరుద్ధ దాస్ తెలిపారు. మెడికల్, టూరిజం సహా అన్ని రకాల వీసాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో, ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

## 15 ఏళ్ల సమయమిచ్చినా మీరేం చేయలేరు..
# నాకు 5 నిమిషాలు ఇచ్చే దమ్ముందా?

- మొదటి పేజి తరువాయి

సమయం ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్ మాట్లాడుతూ, తమకు 15 నిమిషాల సమయం ఇస్తే హిందువులు లేకుండా చేస్తానని అన్నారని మండిపడ్డారు.

15 నిమిషాలు కాదు 15 గంటలు, 15 రోజులు, 15 నెలలు అవసరమైతే 15 సంవత్సరాలు ఇచ్చినా మీరేం చేయలేరని అన్నారు. మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారు మీరేం చేస్తారని మండిపడ్డారు. కానీ తమకు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని అన్నారు. తాను ఎక్కడకు రావాలో చెప్పాలని అన్నారు. నీ ప్రాంతానికి రావాలా, నీ ఇంటికి రావాలా, ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని అన్నారు. తనకు కత్తి, తుపాకీ ఏదీ వద్దని వ్యాఖ్యానించారు.

# వైఎస్ జగన్ను కలిసిన ప్రముఖ నటుడు బ్రహ్మానందం

- మొదటి పేజి తరువాయి

ఒకరికొకరు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. బ్రహ్మానందం యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## పెమ్మసాని 18 రోజులు సినిమా చూపించాడు.. పారిపొమ్మని సీఐ చెప్పాడు: అంబటి రాంబాబు

మూడు కేసులకు సంబంధించి 18 రోజుల పాటు మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ మూడు కేసుల్లో బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై మండిపడ్డారు. "24 గంటల్లో సినిమా చూపిస్తానన్నావ్... 18 రోజులు సినిమా చూపించావు. ఇందులో ఎవరు హీరో? నేనే హీరో. మీరు విలన్లు అయ్యారు" అని అన్నారు.

**మీడియాతో మాట్లాడుతూ అంబటి చేసిన కీలక వ్యాఖ్యలు ఇవే:**

ఇరవై రోజులుగా ఎన్నో జరిగాయి. ఏం జరిగిందో ప్రజలు అర్థం చేసుకున్నారు.

జనవరి 31 అర్ధరాత్రి నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు బెయిల్ ఇవ్వడంతో మొన్న విడుదల అయ్యాను.

ఈ 18 రోజులు మాట్లాడే అవకాశమే రాలేదు. నా కూతురు అందరికీ అర్థమయ్యేలా అన్ని విషయాలు చెప్పింది.

టీడీపీ కట్టిన ఫ్లెక్సీ వద్దకు వెళ్లి మంచి పద్ధతి కాదని చెప్పే ప్రయత్నం చేశాను. ఫ్లెక్సీని నేను చించివేయలేదు.

మరుసటి రోజు గుళ్లలో పూజలు చెయ్యమని పార్టీ నుంచి సమాచారం వచ్చింది. పర్మిషన్ తీసుకుని అక్కడకు వెళ్లాను.

తిరిగి వస్తుంటే కారు అడ్డుకుని అమ్మ, అక్క అంటూ బూతులు తిట్టారు. ఆ తర్వాతే నేను కూడా తిట్టాను.

తర్వాత ఇంటికొచ్చి ఆలోచిస్తే నా అంతరాత్మ ఒప్పుకోలేదు. నేను అన్న మాటలు చంద్రబాబును ఉద్దేశించి కాదు. ఇంటికి వచ్చిన తర్వాత పశ్చాత్తాపానికి గురయ్యాను.

ఐదు గంటలకు ఇంటివద్దకు పలు నియోజకవర్గాల నుంచి భారీగా జనం వచ్చారు. నా కుటుంబ సభ్యులు, మనవళ్లు ఇంట్లో ఉన్నారు. ఏడు గంటలపాటు టీడీపీ గూండాలు రచ్చ చేశారు. ఇంటిపై దాడి చేసిన వారంతా కమ్మవారే. పోలీసుల అండతో రెచ్చిపోయారు. ఎక్కడైనా పోలీసులు, గూండాలు ఒక్కటవుతారా?

వైసీపీ వారిని మా ఇంటి వద్దకు రానివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. పారిపోవాలని సీఐ గంగా వెంకటేశ్వర్లు నాతో చెప్పారు. పారిపోవడం కన్నా చచ్చిపోవడం మేలని నేను చెప్పాను.

పోలీసులు నన్ను తీసుకెళ్లి లాకప్ లో పెట్టారు. రాత్రి 2 గంటలకు స్టేషన్ పైకి తీసుకెళ్లి నన్ను కొట్టడానికి ప్రయత్నించారు. కానీ కొట్టలేదు. నన్ను కొట్టడానికి ప్రయత్నించడంపై న్యాయపోరాటం చేస్తా.

నల్లపాడు సీఐ వంశీ రిమాండ్ రిపోర్ట్ లో... "కమ్మ నా కొడకల్లారా" అని తిట్టానని రాశాడు. నా ఇద్దరు అల్లుళ్లు కమ్మవారే. కులాల పేరుతో రెచ్చగొడుతున్నది మీరే.

పెమ్మసాని చంద్రశేఖర్ మూల్యం చెల్లించే రోజు వస్తుంది. తప్పక మూల్యం చెల్లించాల్సిందే.

పోలీసులతో హత్యలు చేయించడం చంద్రబాబుకు అలవాటే. ఆ అలవాటు నారా లోకేశ్ కి వచ్చింది.

నేను కమ్మ వ్యతిరేకిని కాదు. నన్ను నిర్మూలించాలని రెడ్ బుక్ లో రాసుకున్నారట.

చంద్రబాబు కమ్మని ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ కాపుకాస్తున్నాడు.

# జనాభా లెక్కల సేకరణలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాలి






**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 20**

జనాభా లెక్కల సేకరణ విషయంలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆపి ఇండియా డా.వివిఎల్ఎన్ శర్మ కోరారు. సెన్సస్ ఇండియా -2027 పై ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ-2027 కు సంబంధించిన సన్నద్ధత అంశాలు, మాస్టర్ ట్రైనర్స్,ఫీల్డు ట్రైనర్ల ఖరారు,జిల్లా సెన్సస్ అధికారులు,చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా. వివిఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది, ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ),రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో డిజిటల్ అక్షరాస్యత చాలా బాగుందని కావున ఖచ్చితంగా ఉత్తమ డేటాను సేకరించడానికి వీలు కలుగుతుందని డా.శర్మ పేర్కొన్నారు.జనాభా గణన డేటా ప్రణాళిక, విధాన అభివృద్ధి, సమాజ అవసరాలను అర్థం చేసుకోవడానికి కీలక మైనదిగా ఆయన చెప్పారు.అంతేగాక ఖచ్చితమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపు కోసం ప్రక్రియ చాలా ముఖ్యమైనదని చెప్పారు. జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు.అంతేగాక డేటా సేకరణ కోసం నియమించబడే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణపై కూడా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణ విజయవంతం అనేది సేకరించే డేటాను బట్టి ఉంటుందని చెప్పారు.జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డా.శర్మతెలిపారు. 2027 జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణతో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు సహితం వ్యక్తిగతంగా సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకునేందుకు వీలుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.శర్మ వెల్లడించారు.జనాభా లెక్కల సేకరణ విషయంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈసమావేశంలో జనాభా లెక్కల సేకరణ రాష్ట్ర నోడలు అధికారి.. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ఈసారి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్,వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు.వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్ మాట్లాడుతూ దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కావున రాష్ట్రంలో విజయవంతంగా జనాభా లెక్కల సేకరణకు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకు సంబంధించి అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి సెన్సస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తరపున సిడిఎంఎ జి.సంపత్ కుమార్,కమీషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డు ఆర్.కూర్మనాథ్, స్వర్ణ గ్రామ, వార్డుల డైరెక్టర్ శివ ప్రసాద్, జిల్లా సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు,వివిధ మునిసిపల్ కార్పొరేషన్ల ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన మున్సిపల్ కమీషనర్లు, జేసిలు, డిఆర్ఓలు,అదనపు కమీషనర్లు,డిప్యూటీ కమీషనర్లు,రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# ఏసీబీ వలలో వ్యవసాయ శాఖ అధికారి

## -షేక్ .మహమ్మద్ -రూ 20 లంచం డిమాండ్

## పురుగుమందుల శాంపిల్స్ తీసేందుకు డిమాండ్ -చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడి





**పెన్ పవర్ ,కంభం ఫిబ్రవరి 20**

ఏసీబీ అధికారుల వలలో కంభం వ్యవసాయ శాఖ అధికారి షేక్ .మహమ్మద్ లంచం తీసుకుంటూ చిక్కడం కలకలం సృష్టించింది. ఏసీబీ డిఎస్ పీ రామకృష్ణుడు శుక్రవారం కంభం వ్యవసాయ శాఖ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. కంభం వ్యవసాయ శాఖ అధికారి గా పనిచేస్తున్న మహమ్మద్ తురిమెళ్ళ అంజలి ట్రేడర్స్ చెందిన వ్యాపారి రవీంద్ర కుమార్ ను షాపులో తనిఖీలు చేసి శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపాలని చెప్పాడు. నీకు ఇబ్బంది లేకుండా చేస్తామని రూ. .20 వేలు డిమాండ్ చేయడంతో విధి లేని పరిస్థితిలో ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారు ఒక పథకం ప్రకారం శుక్రవారం ఫిర్యాదారుడు రవీంద్ర కుమార్ సార్ మీరు అడిగిన రూ ఇరవై వేలు తీసుకొచ్చాను అని చెప్పడంతో ఇంటికి వెళ్తున్న ఏవో లంచం తీసుకుంటుండగా సమీపంలో మాట వేసిన ఏసీబీ అధికారులు వ్యవసాయ శాఖ అధికారిని పక్కాగా పట్టుకోవడం జరిగింది. కాగా ఏవో వ్యాపారి మధ్య ఏమి జరిగిందో ఎవరికి అంతు చిక్కలేదు . జరిగిన సంఘటనతో ఏసీబీ అధికారులు ఏవో పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు తరలించనన్నట్లు తెలిపారు. ఏసీబీ దాడుల సంఘటనను గమనించిన సమీపంలోని ఉద్యోగులు అనేక కార్యాలయాల్లో పనిచేస్తున్న వారు ఇతర పనులు ఉన్నట్లు జారు కొనడం కోసమెరుపు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐ శేషు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 25న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు

# వెలుగొండ పర్యటన





**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 20**

ఈనెల 25న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ పర్యటన నేపథ్యంలో తాడేపల్లిలోని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నివాసంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు సంపూర్ణ సమాచారంతో రావాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు లోక్ సభ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు,బి.ఎన్. విజయ్ కుమార్, ముత్తుముల అశోక్ కుమార్ రెడ్డి, వై.పాలెం.. దర్శి నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జులు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.

# ఫ్యామిలీ అటాచ్మెంట్





## వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన లోకేష్

## ఎమ్మెల్యేల కుటుంబాలతో భేటీ

## భవిష్యత్ టీంకు రెడీ -నేతల ఖుషి ఖుషి

## నాయకుల మనసు గెలుచుకున్న లోకేష్

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఫిబ్రవరి 20:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యేలు, మంత్రులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులను వారి కుటుంబ సభ్యుల్లో లోకేష్ పట్ల మరింత ఆదరణ ఆప్యాయతను పెంచింది. సాధారణంగా ఎప్పుడు బిజీగా ఉండే ఎమ్మెల్యేలు, మంత్రులు కుటుంబ సభ్యులతో కలిసి ఇటువంటి కార్యక్రమాలకు తక్కువగా హాజరవుతూ ఉంటారు. మంత్రి నారా లోకేష్ జిల్లాకు చెందిన అందరూ ఎమ్మెల్యేలు వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ప్రత్యేక విందు ఇచ్చారు. వారు తీసుకువచ్చిన కానుకలను స్వీకరించడమే కాకుండా, పిల్లలను దగ్గరకు తీసుకొని లాలించారు. పిల్లలు పెద్దలతో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. వారితో కలిసి విందు భోజనంలో పాల్గొన్నారు. కొందరు నాయకులు ఈ సందర్భంగా తమ కష్టాలు, ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అన్ని విషయాలను ఆయన సావధానంగా విన్నట్లు తెలియ వచ్చింది. ప్రతి ఒక్కరితో సమయం కేటాయించడం వల్ల లోకేష్ తో తమ కుటుంబాలకు మరింత అటాచ్మెంట్ పెరిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ ఆలోచన తీరును అభినందిస్తున్నారు. కొందరు ఎమ్మెల్యే లతో లోకేష్ మరింత చనువుగా ఉండడంతో వారు సంబరపడిపోతున్నారు.

**భవిష్యత్తు టీం రెడీ...:** రాజకీయంగా, ప్రభుత్వంలోనూ నంబర్ టు గా ఉన్న మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో తన టీంను సిద్ధం చేసుకున్నందుకే ఇటువంటి సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జూనియర్లతో కలిసి సమయం కేటాయించడానికి చాలా కారణాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. భవిష్యత్తులో రాజకీయంగా తన వైపు గట్టిగా నిలబడి పనిచేసే వారిని ఎంపిక చేసుకునే క్రమంలో భాగంగానే ఈ విందు కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జిల్లాకు చెందిన ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తో పాటు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఇంటూరి నాగేశ్వరరావు, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, ఏలూరి సాంబశివరావు, విజయ్ కుమార్, ఎం కొండయ్య యాదవ్, వారి కుటుంబ సభ్యులు అందరూ హాజరయ్యారు. వారి చదువులు చేస్తున్న పనులు ఇతర అన్ని అంశాలను కూలంకుషంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి హెల్తీ అట్మాస్ఫియర్ ఎప్పుడు లేదని కొందరు నాయకులు తెలిపారు. పరిచయాలు పలకరింపులు సరదా ముచ్చట్లు విందులు బహుమతులు ఫోటోలు ఎలా కుటుంబ సభ్యులతో కలిసి సరికొత్త పండుగను సెలబ్రేట్ చేసుకుంటూ ఫ్యామిలీ తో గ్రూప్ ఫోటోలు దిగారు.

**పార్టీ అధ్యక్షులతోనూ...:** కేవలం ఎమ్మెల్యేలు వారి కుటుంబ సభ్యులే కాకుండా జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఇతర ముఖ్య





నాయకుల కుటుంబ సభ్యులతో త్వరలో మళ్లీ ఇటువంటి విందు పరిచయ కార్యక్రమం నిర్వహిస్తారని చెబుతున్నారు. దీనివల్ల లోకేష్ తో మరింత సాన్నిహిత్యం ఆ కుటుంబ సభ్యులతో ఉంటుందని భావిస్తున్నారు.

**కొత్త కొత్త ఆలోచనలు...:** పార్టీ కార్యకర్తలకు మరింత దగ్గర కావడానికి లోకేష్ కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లో సైతం పార్టీని అంటి పెట్టుకున్న వారికి మరింత గుర్తింపు ఇచ్చే విధంగా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**ఆడపడుచులకు ఆత్మీయ సత్కారం...** విందు అనంతరం ఆడపడుచులకు మా ఇంటి గౌరవం అంటూ తమ కుటుంబ సభ్యులు లాగే భావించి మంగళగిరి పట్టుచీరలు అందించారు. లోకేష్ ముఖ్యంగా మహిళలు పిల్లలతో చక్కగా కలిసిమెలిసి మాట్లాడుతూ ఆత్మీయ కబుర్లు చెప్పారు వివిధ సమస్యలు అభివృద్ధి పనుల కోసం ప్రజాప్రతినిధులు ఇచ్చిన గ్రీవెన్స్ స్టేటస్ రిపోర్టును వారికి అందజేశారు ఆత్మీయ విందు సుమారు మూడు గంటలసేపు ప్రజాప్రతినిధుల కుటుంబాల్లో మరిచిపోవాలని అనుభూతులను మిగిల్చింది.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు
# దాతృత్వం చాటుకున్న గుంటిమడుగు శ్రీనివాస వర్మ

**సియస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన సియస్ పురం లోని రెండు మసీదుల పరిధిలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు అలాగే ఇంటి వద్దనే ఉపవాసాలు పాటిస్తున్న మహిళలకు టిడిపి నాయకులు చింతపూడి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుంటిమడుగు శ్రీనివాస్ వర్మ రంజాన్ రెండవ రోజుమొదటి శుక్రవారం సందర్భంగా సాయంకాలం ఆర్ఎంఎస్ కళ్యాణమండపంలో సుమారు 300 మందికి తమ మంచి మనసుతో ఇఫ్తార్ విందు ఇచ్చి దాతృత్వం చాటుకున్నాడు వీరిని మసీదుల ఇమాములు మౌజాన్లు గ్రామ ముస్లిం పెద్దలు ముస్లిం సోదరులు సహచర మిత్రులు శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల



పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి సీనియర్ నాయకులు మన్నెపల్లి శ్రీనివాసులు ఎన్సీ మాలకొండయ్య, మాజీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదినేని



లక్ష్మణ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, పఠాన్ ఖాజా మహబూబ్, పటాన్ నాయబ్, రుసుం షాను తదితర ముస్లిం పెద్దలు సహచరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ రమాదేవికి మోడీ చిత్రపటాన్ని అందజేస్తున్న బిజెపి నేతలు

### ప్రభుత్వ కార్యాలయాలకు మోడీ చిత్రపటాలు అందజేత



**దొనకొండ ఫిబ్రవరి 20 పెన్ పవర్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాస్ ల సూచనలతో దొనకొండ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటా లను దొనకొండ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు రొడ్ద వెంకట్రావు,ప్రకాశం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలుత తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ బి రమాదేవికి అందజేయడం జరిగింది, తదనంతరం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో, గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో, ఉపాధి హామీ కార్యాలయంలో, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు వెంకట్రామయ్య, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు దయ్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

మండల కేంద్రంలోని వెలిగండ్ల కేజీబీవీ కళాశాలలో చదువుతున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. లక్ష్మీ జ్యువెలర్స్ చాగని బ్రహ్మారెడ్డి సహకారంతో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్ సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ సమాజంలోని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులతో సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుశీల, జిల్లా మహిళా సహ కన్వీనర్ యం గోవర్ధని, మండల మహిళా కన్వీనర్ కె పద్మావతి, మండల మహిళా సహ కన్వీనర్లు వి పెంచలమ్మ, మండల సహ కన్వీనర్లు కె కొండయ్య, ఇండ్ల శ్రీనివాసులు, మండల కమిటీ సభ్యులు కె నాగార్జున, పామూరు ఖండ ధర్మ ప్రసారక్ యం అచ్యుతరావు,కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని బిల్లులు పొందండి

### లబ్ధిదారులకు సూచనలు సలహాలు ఇచ్చిన గిద్దలూరు హౌసింగ్ డిఈ ఖదీర్ భాష



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

లబ్ధిదారులు తమకు మంజూరైన పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకొని అందవలసిన బిల్లులను పొందాలని గిద్దలూరు హౌసింగ్ డిఈ షేక్ ఖదీర్ భాష తెలిపారు. శుక్రవారం ఆయన కొమరోలు మండలం రాజుపాలెం లోగల లే అవుట్ ను సందర్శించి ఉగాది లక్ష్యంగా నిర్మాణాలు జరుగుతున్న పక్కా గృహాలను పరిశీలించారు. 2.0 పథకంలో బేస్మెంట్ లెవెల్, లింటల్ లెవెల్ ,రూఫ్ లెవెల్ లో ఉన్న గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ పక్కా గృహాలు మంజూరు చేసి, వారి సొంత ఇంటి కలను సహకారం చేయాలనే ఆశయంతో ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఉగాది పండుగలోపు పక్కా గృహాలను పూర్తిచేసే లక్ష్యంతో ప్రభుత్వం లబ్ధిదారులకు పూర్తి సహకారం అందిస్తున్నదని ,పక్కా గృహాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు .అందువల్ల లబ్ధిదారులు పక్కా గృహాలను పూర్తిచేసుకుని అందవలసిన బిల్లులను పొందాలని ఆయన లబ్ధిదారులను కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు హౌసింగ్ ఏఈ జి కృష్ణారెడ్డి, రాజుపాలెం లేఅవుట్ లోని లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులు ఇళ్ల వద్ద చదువుకునేందుకు తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలి

### పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చిన అల్లినగరం హై స్కూల్ హెచ్ఎం మామిడి పద్మజ, ఉపాధ్యాయులు.

### సక్రమంగా పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారిలో మార్పు తెచ్చిన ఉపాధ్యాయులు.



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నందువల్ల విద్యార్థులు ఇంటి దగ్గర చదువుకునేందుకు వారి తల్లిదండ్రులు విద్యార్థులకు సౌకర్యాలు, సమయం కల్పించాలని అల్లినగరం లోని మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు మామిడి పద్మజ ,పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థులు వారి ఇళ్ల వద్ద ఎలా చదువుకుంటున్నారని విషయాన్ని పరిశీలించేందుకు హెచ్ఎం పద్మజ ఆదేశాల మేరకు ఆ పాఠశాల గణితం స్కూల్ అసిస్టెంట్ ఎస్ చంద్రమోహన్ హిందీ స్కూల్ అసిస్టెంట్ మొర్రి పిచ్చయ్య గురువారం రాత్రి శుక్రవారం ఉదయం టెన్త్ విద్యార్థుల ఇళ్లను సందర్శించారు. ఆ సందర్భంగా విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే నెల నుంచి ప్రారంభం కానున్నాయని,అందువల్ల విద్యార్థులు ఇళ్ల వద్ద చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించవలసి ఉన్నదని వారు తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి వారు చదువుకునేందుకు సౌకర్యాలు కల్పించాలని, అంతేకాక ఇంటి పనుల నుండి వారిని మినహాయించి చదువుకునే సమయం కల్పించాలని, అప్పుడే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలను సంతృప్తికరంగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు రక్షకులు సాధించి పెడతారని వారు వివరించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఎంతో బాధ్యత ఉన్నదని వారు తెలిపారు. కాగా ఇటీవల సక్రమంగా పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను వారు గుర్తించి వారికి చదువు ఆవశ్యకత ,చదువు వలన కలిగే ప్రయోజనాలు ,ఉజ్వల భవిష్యత్తు తదితర వాటిని వివరించి తిరిగి వారు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యే విధంగా కృషి చేశారు. ఆ సందర్భంగా వారి తల్లిదండ్రులు కూడా సూచనలు సలహాలు ఇచ్చి అంగీకరింపజేశారు. దీనితో కొందరు విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరై చదువుకునేందుకు సుముఖత వ్యక్తం చేశారు .దీనితో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలించింది.

# సహకార సంఘాల ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి

### సమ్మెతో మూత పడిన సహకార సంఘాలు, నిలిచిపోయిన రైతాంగ సేవలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 20**

సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా మార్కాపురం జిల్లా కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ధర్నాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అప్కాబ్ వార్ని, కమిషనర్ తో పిఎ సి ఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గత 18 నెలలుగా ఎన్నోసార్లు కోరినప్పటికి సమస్యలు పరిష్కరించడంలో ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉద్యోగుల సమ్మె బాట పట్టినారని అన్నారు. ధర్నాలు, నల్లబ్యాడ్జిలతో విధులు నిర్వహిస్తు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2060 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల ఉద్యోగులు 9000 మంది తో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం చేసి ప్రభుత్వానికి వినతి పత్రం అందించామన్నారు.అయిన ప్రభుత్వం స్పందించక పోవడంతో అనివార్యంగా ఉద్యోగులు రోడ్ల మీదకు వచ్చారని అన్నారు. రాష్ట్ర జె. ఏ. సి. నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులకు జి.ఓ 36 ను అమలు చేయాలని అన్నారు. 2019 మరియు 2024 పి. ర్. సి. ఇవ్వాలి, లేని పక్షం లో 50% తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2 లక్షలు గ్రాడ్యూటీ సీలింగ్ ఎత్తివేసి ఎక్ట్ ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలి. 2019 తరువాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అన్నారు.సహకార సంఘాల ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా పిఎసిఎస్ మార్కాపురం చైర్ పర్సన్ జవ్వాజి రామానంజుల రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి సోమయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ పి రూబెన్, రైతు సంఘం సీనియర్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు సహకార సంఘ ఉద్యోగుల సంఘం నాయకులు రంగయ్య, ఎర్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాంద్ బాషా, శేషిరెడ్డి. మార్కాపురం జిల్లాలోని సహకార సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దొనకొండ లో పరిశ్రమల నిర్మాణానికి ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి

**దొనకొండ ఫిబ్రవరి 20 పెన్ పవర్**

ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన దొనకొండ లో పరిశ్రమలు నిర్మాణం చేసి అభివృద్ధి బాటలు వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల శాఖ సమావేశం శుక్రవారం జరిగింది. అనంతరం పారిశ్రామిక కారిడార్ ప్రాంతాలు సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర విడిపోయిన సందర్భంలో దొనకొండ రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతమని శ్రీకృష్ణ కమిషన్ తెలిపిందని అన్నారు. రాజధాని వస్తే తమ బతుకులు బాగుపడతాయి ఈ ప్రాంత ప్రజలు ఆశ పడ్డారని తెలిపారు. ఆనాటి టిడిపి ప్రభుత్వం రాజధాని చేయకపోయినా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి పరిశ్రమలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తావని 2015లో ప్రకటించిందని గుర్తు చేశారు. మండల కేంద్రంలో రైల్వే లైన్లు ఆనుకొని రుద్ర సముద్రం వరకు ఉన్న ప్రాంతంలో 25 వేల ఎకరాల భూమి ఉన్నదని అది పరిశ్రమలు అనుకూలమైన ప్రాంతమని ప్రభుత్వ ప్రకటించడానికి తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ వెనకబాటు పోగట్టుగలమని ప్రభుత్వం గుర్తించాలని అందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో




సిపిఎం మండల నాయకులు చిరుపల్లి అంజయ్య కుందుర్తి చిన్న నర సింహులు కొండ ఫ్రాన్సిస్ కృష్ణ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవేశంలో చేసిన తప్పులకు శిక్షను అనుభవించాల్సి వస్తుందని

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

పట్టణంలోని సబ్ జైల్ ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలతో మాట్లాడుతూ ఆవేశంలో చేసిన తప్పులకు శిక్షను అనుభవించాల్సి వస్తుందని, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు మార్పు రావడం కోసం జైలులో ఉంచుతారని, జైలు జీవితం అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును తాగుడుకు , ఇతర వ్యసనాలకు ఖర్చు చేసి ఒంటిని, ఇంటిని గుల్ల చేసుకోవద్దని అన్నారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏవైనా సందేహాలు నివృత్తి చేసుకోవడం కోసం జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా సబ్ జైలు లోని పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెంట్ యూ. లింగారెడ్డి,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి రథోత్సవం





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 20**

మార్కాపురంలో శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని పురవీధులలో భక్తులకు దర్శనమిస్తూ స్వామివారి రథోత్సవం కొనసాగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో అమ్మవారి శాల కమిటీ ఆహ్వానం మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి శాల సభ్యులు, టిడిపి నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరంలో ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయండి

వాహన రాకపోకలకు లేస్తున్న విపరీతమైన దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, మసీదుకు ప్రార్థనకు వెళుతున్న భక్తులు.

ఇళ్లలోకి ,మసీదు లోనికి చేరుతూ అనారోగ్యాలకు గురి చేస్తున్న విపరీతమైన దుమ్ము.

సిమెంటు రోడ్డు ఏర్పాటుకు పెకలించిన తారు రోడ్డు

సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయడంలో జరుగుతున్న జాప్యం.

తక్షణ చర్యలు తీసుకొని ఎడల ప్రజలతో ధర్నా చేయుటకు సిద్ధం

అల్లినగరం మాజీ ఎంపీటీసీ సభ్యులు పుల్లా కేశవ రాయుడు.





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో అధ్వాన్నంగా ఉన్న తారు రోడ్డును పెకలించి సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే సిమెంటు రోడ్డు ఏర్పాటులో జాప్యం జరుగుతున్నందువల్ల పెకలించిన తారు రోడ్డుపై వాహనాల రాకపోకల సందర్భంగా లేస్తున్న విపరీతమైన దుమ్ము తో ప్రజలకు వాహనదారులకు ప్రయాణికులకు, నమాజ్ కు వెళ్లే ముస్లిం భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు పుల్లా కేశవ రాయుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అల్లినగరం గ్రామ సరిహద్దు లో ఉత్తరం వైపున గల ట్రాన్స్ఫారం వద్ద నుంచి 100 మీటర్ల మేర మసీదు వరకు గతంలో సిమెంట్ రోడ్డు కు బదులుగా తారు రోడ్డు వేశారు. తారు రోడ్డు దెబ్బతిని గుంతలు , గోతులమయంగా మారి అద్వాన స్థితికి చేరింది. .సదరు అద్వాన్నంగా మారిన తారు రోడ్డును తొలగించి 100 మీటర్ల సిమెంట్ రోడ్డు వేసేందుకు ఇటీవల అధికారులు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా గ్రామానికి ఉత్తరం వైపు ఉన్న తారు రోడ్డును గత 10 రోజుల క్రితం జెసిబి లతో పెకలించి తారు కంకర వ్యర్ధ మిశ్రమాన్ని రోడ్డు అంచులకు చేర్చారు .అయితే సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నందువల్ల గత వారం రోజులుగా వాహన రాకపోకలతో పెకలించిన తారు రోడ్డు ప్రదేశంలో విపరీతమైన దుమ్ములేస్తూ పొగ మంచును తలపిస్తున్నదని, .సదరు దుమ్ము ఇళ్లలోనికి ,మసీదులోనికి, సమీపంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల లోనికి, గ్రామ సచివాలయం లోనికి వెళ్తూ ఇబ్బందులకు అనారోగ్యాలకు గురి చేస్తున్నదని పుల్లా కేశవరాయుడు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు రోజుకు ఐదు పూటలా నమాజులకు రోడ్డు పక్కన ఉన్న మసీదుకు వెళ్తున్నారని రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు మసీదులోనే ఉంటూ రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేసుకుంటూ ఉన్నారని ,ఇక ప్రతి శుక్రవారం జుమా నమాజుల కొరకు మసీదుకు హాజరైన భక్తులు మసీదులోనికి చేరుతున్న దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారని కేశవరాయుడుతోపాటు పలువురు ముస్లిం భక్తులు తెలిపారు ..కావున ప్రజల ఆరోగ్యాలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని అప్పటివరకు కనీసం రోజుకు ఐదారు పర్యాయాలు రోడ్డు పై ట్యాంకర్ల ద్వారా నీరు చల్లించి దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు పుల్లా కేశవ రాయుడు కోరుతున్నారు. రోజుకు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్న సందర్భంగా రోడ్డుపై లేస్తున్న విపరీతమైన దుమ్ముతో ఇబ్బంది పడుతున్న అల్లినగరం ప్రజల ఆందోళన అనారోగ్య పరిస్థితులపై తాను ఆర్ అండ్ బి డి ఈ తో ఫోన్లో సంప్రదించగా ,మానవత్వం తో ప్రజల సౌకర్యార్థం దయా దాక్షిణ్యంతో సిమెంట్ రోడ్డు వేస్తున్నామని, దుమ్ము లేవకుండా తగు చర్యలు తీసుకుంటామని డి ఈ నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారని కేశవ రాయుడు తెలిపారు. అయితే తాను కూడా సీనియర్ కాంట్రాక్టర్నేనని, ప్రస్తుతం కర్ణాటకలో కాంట్రాక్టు పనులు చేయిస్తున్నానని, కొమరోలు మండలంలో అనేక సిమెంట్ రోడ్లు వేశానని, ముఖ్యంగా కొమరోలు పట్టణంలో అప్పటి శాసనసభ్యులు పగడాల రామయ్య సహకారంతో గ్రామానికి ఉత్తరం వైపు నుంచి దక్షిణం వైపున చివరి వరకు సిమెంట్ రోడ్డు పనులు చేయించానని, అయితే గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేసే సమయంలో రోడ్డు పెకలించిన అప్పటినుంచి సిమెంట్ రోడ్డు నిర్మాణం అయ్యేంతవరకు ట్యాంకర్ల ద్వారా రోజుకు ఐదు ఆరు పర్యాయాలు నీళ్లు చల్లుతూ దుమ్ము లేవకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయవలసిన బాధ్యత అధికారులదేనని, అందుకు నిబంధనలు కూడా ఉన్నాయని, తాను ఆర్ అండ్ బి డి ఈ కి వివరించానని తెలిపారు. రోడ్డు నిర్మాణం పనులు మరింత జాప్యం జరుగుతూ ఇలాగే దుమ్ములేస్తూ, ప్రజలకు, మసీదుకు నమాజులకు వెళ్లే ముస్లింలకు ఇబ్బందులు కలగడం కొనసాగితే తాను తమ గ్రామ ప్రజలతో రోడ్డుపై ధర్నా చేయుటకు వెనుకాడనని కేశవరాయుడు హెచ్చరించారు. పరిస్థితులు అంతవరకు రాకుండా రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అప్పటివరకు రోడ్డుపై దుమ్ము లేవకుండా రోజుకు కనీసం అయిదారు పర్యాయాలు ట్యాంకర్ ద్వారా నీళ్లు చల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కేశవరాయుడు కోరారు.

## మంత్రి లోకేశ్ ఆత్మీయ విందులో ఎమ్మెల్యే ముత్తుముల కుటుంబం



**గిద్దలూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20**

రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ టిడిపి ప్రజా ప్రతినిధులకు,వారి కుటుంబ సభ్యులకు ఇచ్చే ఆత్మీయ విందులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గురువారం రాత్రి ఉండవల్లిలో మంత్రి నివాసంలో విందు జరిగింది. అశోక్ రెడ్డి, పుష్పలీల దంపతులు,తనయులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన దర్శి మోటార్ వాహనముల తనిఖీ అధికారి



**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

పత్రాలు సరిగా లేని వాహనాలను దర్శి మోటార్ వాహనముల తనిఖీ అధికారి పి రవికుమార్ శుక్రవారం పామూరులో తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ఐదు ఎలక్ట్రిక్ ఆటోలకు పెనాల్టీ విధించింది సీజ్ చేశారు.ఈసందర్భంగా ఎంవీఐ రవికుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.హైవే రోడ్లు వేసిన తర్వాత ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రమాదాలు నివారణకు ప్రతి వాహనదారుడు జాగ్రత్తలు పాటించాలి కోరారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పామూరులో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం ఎక్కువగా ఉందని, మైనర్లు సెల్ ఫోన్లు మాట్లాడుతూ అడ్డదిడ్డంగా డ్రైవింగ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పద్ధతులు మార్చుకోకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కదిరి బాబురావు రూ. 1,01,116 /- విరాళం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ను కనిగిరి అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు శుక్రవారం శీలవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కనిగిరి పట్టణం లోని ఒంగోలు బస్టాండ్ లో నూతనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు కావాలని కోరారు .ఈ సంధర్భంగా కదిరి బాబురావు అంబేద్కర్ విగ్రహానికి 1,01,116 రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20**

మండలంలోని నుచ్చుపొద గ్రామంలో నుండి కొండారెడ్డిపల్లి వెళ్లే రోడ్డు పనులు బుధవారం కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు కూటమి నాయకులతో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి దేంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య, రామస్వామి, కవులూరి నజీర్, గ్రామ ప్రజలు, పట్టణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో పౌరులందరూ సమానమే

### - సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ షరీఫ్





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో పౌరులందరూ సమానమేనని ప్రతి ఒక్క పౌరుడు ప్రాథమిక హక్కుల గురించి, వాళ్లు నెరవేర్చవలసిన ప్రాథమిక విధుల గురించి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ షరీఫ్ అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఒంగోలు పట్టణంలోని డి. ఆర్. ఎం. మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ 14 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క బాల బాలికలు నిర్బంధంగా నైనా చదువుకోవాలని ప్రభుత్వాలు కల్పించే ఉచిత విద్య, వసతి గృహాలు సదుపాయం భోజన వసతులను అందుకొని సమాజంలో అన్ని వర్గాల ప్రజల యొక్క విద్యార్థిని విద్యార్థులు చదువు కొనసాగించాలని న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వనైల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి లింగ బేధం తో సంబంధం లేకుండా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, మండల విద్యాశాఖ అధికారి పి సరస్వతి, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రూపుమాపాలనుకోవడం దారుణం

### - రాష్ట్ర, జిల్లా విద్యాశాఖాధికారుల పై ఎయిడెడ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ల ధ్వజం

### - ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి వినతి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యా వ్యవస్థను సమూలంగా రూపుమాపాలనే దురాలోచనను చేస్తున్న రాష్ట్ర.. జిల్లా విద్యాశాఖాధికారుల కుట్రను నిలుపుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లను కోరుతున్నానట్లు ఒంగోలు ఏబీఎం జూనియర్ కాలేజ్ అండ్ హైస్కూల్ కరస్పాండెంట్ కొమ్మూరి రవిచంద్ర, చీరాల ఎమ్మెస్ హై స్కూల్ కరస్పాండెంట్ జాన్ సుధాకర్, కనిగిరి చిత్తరంజన్ అరబిక్ ఓరియంటల్ ఎలిమెంటరీ స్కూల్ కరస్పాండెంట్ సోలోమన్ రాజు, ముప్పవరం పిఎస్ ఎన్ సి సి హై స్కూల్ ముప్పవరం కొడాలి నాగ వెంకట్ లు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం మార్చి 28, 29 తేదీలలో మా పాఠశాలల్లో జిల్లా విద్యాశాఖాధికారులు నిర్వహించ తలపెట్టిన సిబిటి (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) పరీక్షను రాష్ట్ర హైకోర్టు వారు 9-5-2025న కొట్టి వేసి రాత పరీక్ష ద్వారానే ఎయిడెడ్ ఉపాధ్యాయ నియామకం పరీక్షను స్టాఫ్ సెలక్షన్ కమిటీ ద్వారానే జరపాలని మూడు వారాల్లో నియామక ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు వారి తీర్పు ద్వారా ఇచ్చి ఉన్నారని తెలిపారు. అయినా అధికారులు ఇప్పటివరకు అమలు చేయకుండా న్యాయస్థాన తీర్పును ఉల్లంఘిస్తూ మరల సిబిటి టెస్ట్ నిర్వహించాలని కోవటం హైకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకం అన్నారు. తేదీ 11-5. 2025న తీసుకొచ్చిన జీవో నెంబర్ 30లో ఎడ్యుకేషనల్ ఏజెన్సీ ద్వారానే సిబిటి పరీక్షను నిర్వహించాలని స్పష్టంగా ఉన్నప్పటికీ ఆ జీవోను కూడా అమలుపరచకుండా దానికి విరుద్ధంగా ప్రవర్తించడం రాష్ట్ర ప్రభుత్వానికి మరీ ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు విరుద్ధమన్నారు. ఇది పూర్తిగా కోర్టు పరిధిలో ఉన్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ కోర్టు పరిధిని దాటి వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ పరిస్థితుల్లో తేదీ 21-2- 2026 జరపాలని నిర్ణయించిన ఆన్ లైన్ ఉపాధ్యాయ నియామక పరీక్ష జీవో 30కి అనుగుణంగా కాకుండా అలాగే హైకోర్టు వారు జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందని తెలిపారు. కావున ఈ పరీక్షకు పాఠశాల యాజమాన్యాలకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేశారు. ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్వహిస్తున్న సిబిటి పరీక్ష తమ పాఠశాలకు గాని పాఠశాలల కరస్పాండెంట్లు గానీ ఎటువంటి బాధ్యత లేదని అభ్యర్థులకు అదే విధంగా ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. ఈ ఆన్లైన్ పరీక్షకు సంబంధించిన పూర్తి బాధ్యత సంబంధిత విద్యాశాఖ అధికారులదే అని స్పష్టం చేశారు. ఇదే పరీక్ష ఆధారంగా జారీ ఎటువంటి నియామక ఉత్తర్వులకు మా పాఠశాలకు సంబంధం ఉండదని స్పష్టంగా తెలిపారు. అభ్యర్థులలో గందరగోళం కలుగకుండా ఉండుటకు అదే విధంగా మా పాఠశాల ప్రతిష్టకు భంగం కలిగించే అపోహలను నివృత్తి చేయడానికి మాత్రమే పత్రిక ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు. హైకోర్టు వారు జారీచేసిన ఆదేశాలను విద్యాశాఖ వారు తక్షణమే అమలు చేసి చట్టబద్ధమైన విధానంలో ఎయిడెడ్ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ జరపాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## నూతన వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలి

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 20**

పెండింగ్ లో ఉన్న వికలాంగుల పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి నూతన పెన్షన్లను మంజూరు చేయాలని, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నూతన పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సచివాలయాల్లో ఆప్షన్ అందుబాటులోకి తేవాలన్నారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఇంద్రధనుస్సు పేరిట ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 7 వరాలను తక్షణమే అమలు చేయాలని కోరారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 30 మోటారైజ్ డ్ స్కూటీలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1095 జి. ఓ ప్రకారం వికలాంగులకు బంజరు భూములు పంచాలని, వికలాంగులకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 7 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అలాగే వికలాంగుల కు 7 వ తరగతి ప్రామాణికంగా



నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య మాట్లాడుతూ 2016 వికలాంగుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, వికలాంగులకు ప్రతి గ్రామ పంచాయతీ లో పక్కా గృహాలను మంజూరు చేసి వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, వి హెచ్ పి యస్ నాయకులు మన్నెంప్రభాకర్, ఆవులశ్రీను, షేక్నాసర్ వలి, సైదవలి, తెల్లమేకల నారాయణ రాజు యాదవ్, బి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చక్కా బాల చెన్నయ్య, కొలిపాకుల నారాయణ, కోలుపాకుల చెన్నారావు, గుద్దేటి సుబ్బారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసిన దద్దాల



**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 21**

హనుమంతునిపాడు మండలం వేములపాడు సెంటర్ నందు పార్టీ ఆర్యవైశ్య నాయకులు చక్కా బాల చెన్నయ్య,కొలిపాకుల నారాయణ, కోలుపాకుల చెన్నారావు మరియు గుద్దేటి సుబ్బారెడ్డి ను శుక్రవారం కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండల, గ్రామ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారితో మాటామంతి చేశారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, మద్ది తిరుపతయ్య, గుంటక రమణారెడ్డి,మాలపాటి వెంకటరామిరెడ్డి, ఆకుతోట ప్రతాప్, శ్యామల సాంబిరెడ్డి, గుంటకల పెద్దన్న,మల్లెల వెలుగొండయ్య,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,బోడె కొండారెడ్డి, పేరూరి వెంకటేశ్వర్లు, కాశినారాయణ, మాలపాటి బలరామిరెడ్డి, బండ్లమూడి ఆదినారాయణ, శ్యామల శివారెడ్డి,కేతబోయిన వెంకట కాశయ్య, జెట్టిబోయిన రమణయ్య, కంది నారాయణరెడ్డి,మౌలాలి,కత్తి రాజారావు, రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కొదమల బెంజిమెన్, కోలా మత్తయ్య, కొదమల జఫన్య, భూతపాటి కోటేశ్వరరావు, భూతపాటి చిన్న బాలనరసయ్య, భూతపాటి దేవయ్య,మల్లెల నరసయ్య, మల్లెల గాంధీ, పోతం కోటయ్య,గుద్దేటి సుబ్బారెడ్డి, షేక్ కమాల్,కొదమల దేవయ్య,మల్లెల కొండయ్య, గుంటగాని రామయ్య, కొదమల మోజేష్, కేతిరెడ్డి వెంకటేశ్వర్లు, చంటి, నాని, నవీన్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారంలో పలు కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

మండల కేంద్రంలోని అగ్రహారం గ్రామ పంచాయతీలో శానిటేషన్, ఎస్ డబ్ల్యూపీసీ కేంద్రం, అంగన్వాడి కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య శుక్రవారం పరిశీలించారు.గ్రామంలో తడి-పొడి చెత్త వేర్వేరుగా సేకరణ, శుభ్రత నిర్వహణపై ఆయన ఆరా తీశారు. ఎస్ఈబ్ల్యూపీసీ కేంద్రం సక్రమంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో హాజరు, బోధన విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలును సమీక్షించారు.ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పందిటి హరీష్ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తటవర్తి వాసు





**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20.**

పామూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పందిటి హరీష్ గృహప్రవేశ కార్యక్రమమునకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ బోర్డు మెంబెర్ తటవర్తి వాసు విచ్చేశారు. ఈ సందర్భంగా పామూరు పట్టణ ఆర్యవైశ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానమునకు తీసుకొని వెళ్లి దర్శనం అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో ఆశీర్వచనం చేయించడం జరిగింది. తదుపరి పందిటి హరీష్ గారి గృహమునకు విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తటవర్తి వాసు, దేవస్థానం ఛైర్మన్ కోట నరసింహారావు, సెక్రటరీ గాదంశెట్టి గురునారాయణ, దేవస్థానం మాజీ ఛైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, పట్టణ మాజీ సర్పంచ్ సోమిశెట్టి నారాయణ, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్, గోస్టు రామారావు, పామూరు పట్టణ ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

## 208 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేసిన మంత్రి గొట్టిపాటి

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 20**

ప్రకాశం జిల్లా, బల్లికురవ మండలం, ఉప్పుమాగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మొత్తం 208 మంది విద్యార్థులకు ఈ ఉచిత సైకిళ్లను అందజేశారు. కొత్త సైకిళ్లు అందుకున్న విద్యార్థుల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. ?ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ఈ బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థులు సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వస్తూ ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను తీర్చడానికే ఈ ఉచిత



సైకిళ్ల పంపిణీ చేపట్టామని ఆయన వివరించారు. ఈ సైకిళ్ల ద్వారా దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఇకపై ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత సౌకర్యవంతంగా, సరైన సమయానికి పాఠశాలకు చేరుకోవచ్చని



మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## డాక్టర్ షేక్ గౌస్‌కి జాతీయ ఉత్తమ సేవకుడి అవార్డు -పలువురు అభినందనలు






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ కి జాతీయ మానవ హక్కుల సంస్థ నుంచి ప్రతిష్టాత్మక జాతీయ ఉత్తమ సేవకుడు అవార్డు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ గౌస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో తమ సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక సదస్సులు, చర్చా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు, గ్రామీణ ప్రాంతాల్లో మానవ హక్కుల పరిరక్షణ, మహిళలు, బాలలు, వృద్ధులు మరియు అణగారిన వర్గాల సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి విశేషమని సంస్థ గుర్తించిందని, జాతీయ మానవ హక్కుల సంస్థ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అంతోని రాజు అభినందనలు తెలియజేస్తూ మెమెంటోను పోస్టు ద్వారా పంపించారని వెల్లడించారు. ఈ అవార్డు తనకే కాకుండా మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు చెందిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థంగా సేవలు అందించేందుకు ఇది ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌస్ కు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జివికె విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పలువురు ఉన్నతాధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబ్ బాషా భౌతిక కాయానికి దద్దాల నివాళి



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20**

కనిగిరి మున్సిపాలిటీ ఒకట వార్డు సాయినగర్ కాలనీలో షేక్ అన్వర్ భాష కుమారుడు షేక్ మహబూబ్ బాషా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి మహబూబ్ బాషా భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బాషా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, సిరుప గోవర్ధన్ రెడ్డి,షేక్ జిలాని భాష,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, నాగూర్ వలి,షేక్ ఖాసింసా, వంకదారి రాజా మాలి, చిన్ని కొండలరావు, తోక బ్రహ్మయ్య, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## తౌషిక్ కుటుంబాన్ని పరామర్శించిన దద్దాల





**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 20.**

కనిగిరి మున్సిపాలిటీ 9 వ వార్డుకు చెందిన లిసయ్యద్ ఆలీ,మౌలాభి కుమారుడు తౌషిక్ సింగరాయకొండ లోని నవోదయ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతూ అనుమానాస్పద పరిస్థితిలో మృతి చెందిన ఘటనపై కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తీవ్ర విషాదం వ్యక్తం చేసి ఎంతో బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి తౌషిక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా తౌషిక్ తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం ఈ కేసుకు సంబంధించిన ప్రత్యేక అధికారి సిఐ ఖాజావలి కి ఫోన్ చేసి ఆయన మాట్లాడారు ఈ సంఘటనపై త్వరతగతిన విచారణ పూర్తి చేసి,స్కూల్ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని తౌషిక్ కుటుంబానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా దద్దాల నారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్, అబ్దుల్ గపూర్, సిరుప గోవర్ధన్ రెడ్డి, పోలిచెర్ల రహీం భాష, నెంబర్ షరీఫ్, భారతి, షేక్ నాయబ్ రసూల్ నాగూర్ వలి, షేక్ ఖాసింసా, వంకదారి రాజు, మాలి, చిన్ని గారు కొండలరావు, కేతోక బ్రహ్మయ్య, షేక్ ఖాజా, నర్సింగ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 20**

విద్యార్థులు కష్ట పడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్ పర్సన్ వెన్నా ఇందిరా అన్నారు. శుక్రవారం దేవరాజుగట్టులోని చైతన్య ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను కూడా సైన్స్ విద్యార్థినని, డాక్టర్ కావాలనే నా కోరిక నెరవేరలేదన్నారు. ఆమె కోరికను తమ కుమార్తె ను డాక్టర్ చేసి తన ఆశను నెరవేర్చుకున్నానని తెలిపారు. అలాగే మీరు కూడా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.దేశ భవిష్యత్ విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.శంకర్ బాబు మాట్లాడుతూ మంచి ఆలోచనలతో, ఆచరణతో జీవితంలో అనుకున్నది సాధించాలని విద్యార్థులకు సూచించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయ మాట్లాడుతూ కళాశాల చాలా మంచిది అని, పిల్లలు నాలుగు సంవత్సరములు కష్టపడి నలభై సంవత్సరములు ఆనందంగా జీవించాలని ఉద్బోధించారు. కళాశాల డీన్ డాక్టర్ రేఖ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో అందుబాటు లో ఉన్న అవకాశాలు ఉపయోగించుకొని ముందుకు సాగాలని తెలియచేశారు. చివరి అంకంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రజిని, రాణి, సిబ్బంది కిరణ్ మై అనిల్, వీహెచ్ఆర్ విద్యాసంస్థల లోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# క్యాన్సర్ గడ్డతో బాధపడుతున్న చిన్నారికి విద్యార్థుల ఆపన్నహస్తం





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 20**

మెదడులో క్యాన్సర్ గడ్డతో అనారోగ్యానికి గురై బాధ పడుతున్న తొమ్మిదేళ్ల చిన్నారిని, విద్యార్థులు ఏకమై ఆపన్నాహోస్టం అందించారు. పట్టణంలోని కొలుకుల రోడ్డులో నివసించుచున్న యం వి నారాయణ అనే వ్యక్తి టైలరింగ్ పనిచేసుకుంటూ జీవించుచున్నాడు. వీరికుమార్తె గోపిక పూర్ణిమయం పి పి స్కూల్లో నాలుగో తరగతి చదువుతుంది . ఈమధ్య పాపకు వాంతులు ఎక్కువగా ఉండటం వలన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించగా, వారు గుంటూరు జనరల్ హాస్పిటల్ కి వెళ్ళమని చెప్పారు.అక్కడికి వెళ్లి వైద్య పరీక్షలు చేయగా,ఆ పాపకు మెదడులో గడ్డ ఏర్పడినదని తెలిపారు. ఆ గడ్డను తొలగించడానికి రేడియేషన్ చేయించాలని అందుకు కొంత ఖర్చు అవుతుంది అని చెప్పడంతో, టైలరింగ్ పని చేసుకుంటూ జీవించుచున్న ఇతనికి పాప యొక్క అనారోగ్య పరిస్థితికి ఆర్థిక ఇబ్బంది ఏర్పడింది.ఈ పాపకు రేడియేషన్ చేయించడం ద్వారా కొంత వరకు ఇబ్బంది ఉండదని,చెప్పడంతో ఆ పాప తండ్రి సహాయంకోరాడు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, యాజమాన్యం వారు వెంటనే స్పందించి,ఈ పాప వైద్యం కొరకు పాఠశాల విద్యార్థుల నిధి నుండి ఈ పాప వైద్యం కొరకు పదివేలు,అదే పాఠశాలలో పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి ప్రణవి, ఏడవ తరగతి చదువుతున్న లివికశ్రీ,లు వారు మని బ్యాంకులో దాచుకున్నడబ్బులను పాప ఆరోగ్యం నిమిత్తం 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు . మొత్తము నగదును పాఠశాల తరపున రూ. 30,000/- పాప తండ్రి నారాయణ గారికి అందించారు.ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి టీ . లక్ష్మి , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీమణి పుష్పలత, సి ఆర్, పి కోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అబద్దాలకు,అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ పార్టీ వైసిపి



**గాజువాక: పెన్ పవర్ , ఫిబ్రవరి 20:**గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నాయకుల్లో మార్పు లేదని అసత్యాలు అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మిగిలిపోయారని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీనివాసరావు అన్నారు .పాత గాజువాక పార్టీ కార్యాలయంలో 86వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ప్రజారంచకమైన పరిపాలన అందిస్తూ ఉంటే చూసి ఓర్వలేక. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఆవాకులు చవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. కల్తీ నెయ్యి తో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామినీ మోసగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు . 86వ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జగదీష్ , గాజువాక నియోజవర్గ తెలుగు యూత్ అధ్యక్షుడు మానాపురం గణపతి ,ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, 86వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ రేగుంట శ్రీనివాసరావు అధిక సంఖ్యలో వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

## సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ గణబాబు





**ములగాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :**పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శ్రీహరిపురం 58, 59, 60 వార్డుల్లో సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు లను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ స్వయంగా ఇంటింటికి వెళ్లి అందజేశారు. వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహా యం అందించడం జరిగింది.ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, వైద్యం పరంగా ఆ పదలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీ భేదా లు లేకుండా సీ.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా నిధు లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సహాయం అందిస్తు న్నామని స్పష్టం చేశారు. ప్రజలు అవసర సమయంలో ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా క్రింది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు బుద్ధ రవికుమార్ రూ. 26,997/-పిలక విజయ లక్ష్మి రూ. 53,284,సిగతపు శివ చంద్రరావు రూ. 1,00,146 చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు కూటమి ముఖ్య నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ రైతుకు ఎంతో మేలు

## ప్రతి రైతుకు ప్రత్యేక ఐడి నంబర్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

వ్యవసాయం సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ "ఫార్మర్ రిజిస్ట్రీ " చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. అని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని.దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్ ) కేటాయించటం జరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు, కే. రాజశ్రీ తెలిపారు.

**ముఖ్య ఉద్దేశ్యం:**

రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారన్నారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించారన్నారు.

**అర్హులు:** భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు అర్హులన్నారు

నమోదు చేసేందుకు కావలసినవి : రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, చరవాణి నంబర్.

**ప్రయోజనాలు:**

1.పీఎం కిసాన్ చెల్లింపులు
2.అన్నదాత సుఖీభవ
3.పంటల భీమా
4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,
6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,
7.సూక్ష్మసేద్యం పై రాయితీ,
8.పంట రుణాలు
9.పెట్టుబడి సాయం మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు గిద్దలూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో గిద్దలూరు మండలం లో 84శాతం, రాచర్ల మండలం లో 72 శాతం, కొమరోలు 79శాతం బెస్తవారిపేట 77 శాతం మొత్తం 29227 మంది రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేయడం జరిగిందన్నారు. 5409 మంది రైతులు ఇంకా చేయించుకోవలసిన వారు ఉన్నారని ప్రభుత్వం నుండి అన్నీ రకాల పథకాలు అందాలంటే ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జనతా వారధి ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

- ఉత్తరాంధ్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న "జనతా వారధి" కార్యక్రమం భాగంగా ఉత్తరాంధ్ర కార్యాలయంలో ప్రజల నుండి విన తులు స్వీకరించే కార్యక్రమం శుక్రవారం జరి గింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు పివిఎన్ మాధవ్ పాల్గొని ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న జనతా వారధి కార్యక్రమం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలను ప్రజలు తమ వినతుల రూపంలో సమర్పిస్తున్నారని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారం సాధించేందుకు పార్టీ కట్టుబడి పని చే స్తుందని తెలిపారు.ప్రతి శు క్రవారం ఉత్తరాంధ్ర జనతా వారధి కార్యాలయంలో ఒక ఎమ్మెల్యే అందుబాటులో ఉంటూ ప్రజల అర్జీలను స్వీ కరిస్తారని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఉత్త రాంధ్ర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన పిలుపునిచ్చారు.పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్ విజయానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీరంగం ధనేశ్వరరావు, దడి పురుషోత్తం రమేష్, జె. దామోదర్ యాదవ్, జనతా వారధి కన్వీనర్ పొలిమేర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను వినిపించి వినతిపత్రాలు సమర్పించారు.

# అద్దంకి పురపాలక సంఘ కార్యాలయం వద్ద "హ్యాపీ సండే" కార్యక్రమం

## ఉత్సాహంగా పాల్గొనాలని కమిషనర్ పిలుపు

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 20**

అద్దంకి పట్టణ ప్రజల శారీరక, మానసిక ఉల్లాసమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అద్దంకి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'ఆనందాల ఆదివారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అనుసరించి, ప్రతి నెలా రెండు, నాలుగో ఆదివారాల్లో ఈ వేడుకను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 22వ తేదీ (ఆదివారం) ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఈ ఉత్సవం జరగనుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ?ప్రజల్లో ఆరోగ్య స్పృహను పెంపొందించేందుకు యోగా, ధ్యానం, నడక, సైకిల్ తొక్కడం వంటి శారీరక వ్యాయామాలను ఈ కార్యక్రమంలో ప్రోత్సహించనున్నారు. అలాగే, పిల్లలు, యువతలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసే ఉద్దేశంతో ఆటలు, కథలు చెప్పడం, చిత్రలేఖనం వంటి పలు పోటీలను నిర్వహిస్తారు. పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణపై అందరిలోనూ అవగాహన కల్పించేలా స్వచ్ఛందంగా మొక్కలు నాటించడం, వీధులను శుభ్రం చేయించడం తదితర సామాజిక కార్యక్రమాలను చేపట్టనున్నారు. ?వీటితో పాటుగా ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించే విధంగా సంగీతం, నృత్యం వంటి ఆకర్షణీయమైన కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. వయోవృద్ధుల్లో ఆసక్తిని కలిగించేలా



వారితో తేలికపాటి వ్యాయామాలు చేయించడం ఈ కార్యక్రమం మరో ముఖ్య ఉద్దేశం. ఆదివారం ఉదయం జరిగే ఈ 'ఆనందాల ఆదివారం' ఉత్సవంలో పట్టణ ప్రజలు, యువత, విద్యార్థులు, మహిళలు, మరియు వృద్ధులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పురపాలక సంఘ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో ప్రమాదాల నివారణ లక్ష్యం

- అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి రమేష్





**పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రమాదాల నివారణ లక్ష్యంగా
జిల్లా కలెక్టర్ ,ఎస్ పి ,డి టి ఓ, ఆదేశాల మేరకు పాడేరు అరకు జాతీయ రహదారి చీఎ516జు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు ఇందులో భాగంగానే పరిమితికి మించి ప్రయాణికులను తరలి తరలిస్తున్న జీపులను ఆటోలను పై కేసు నమోదు చేశారు అలాగే హెల్మెట్ ధరించని వాహనదారులకు చలనా విధించారు . వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు అనంతరం డుంబ్రిగూడ సంతలో ఆటో డ్రైవర్లు ,జీపు డ్రైవర్లు కు ప్రమాదాలు నివారణ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి రమేష్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాయకోకుల రమణమ్మను పరామర్శించిన దద్దాల



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20**

హనుమంతునిపాడు మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కాయకోకుల నాగరాజు గారి సతీమణి కాయకోకుల రమణమ్మ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ఈరోజు వారి నివాసంలో ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించి, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు నాగరాజు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పల్లపోలు శ్రీనివాసులరెడ్డి,మద్ది తిరుపతయ్య,గుంటక రమణారెడ్డి,మాలపాటి వెంకటరామిరెడ్డి,చక్కా బాల చెన్నయ్య,ఆకుతోట ప్రతాప్, శ్యామల సాంబిరెడ్డి, గుంటకల పెద్దన్న,మల్లెల వెలుగొండయ్య,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,బోడె కొండారెడ్డి,పేరూరి వెంకటేశ్వర్లు, కాశినారాయణ, మాలపాటి బలరామిరెడ్డి, బండ్లమూడి ఆదినారాయణ,శ్యామల శివారెడ్డి,కేతబోయిన వెంకట కాశయ్య,జెట్టెబోయిన రమణయ్య, కంది నారాయణరెడ్డి, మౌలాలి,కత్తి రాజారావు,రాయ వెంకటేశ్వర్ రెడ్డి,కొదమల బెంజిమెన్,కోలా మత్తయ్య ,కొదమల జఫన్య,భూతపాటి కోటేశ్వరరావు,భూతపాటి చిన్న బాలనరసయ్య, , భూతపాటి దేవయ్య,మల్లెల నరసయ్య, మల్లెల గాంధీ, పోతం కోటయ్య,గుద్దేటి సుబ్బారెడ్డి, షేక్ కమాల్, కొదమల దేవయ్య,మల్లెల కొండయ్య, గుంటగాని రామయ్య, కొదమల మోజేష్, కేతిరెడ్డి వెంకటేశ్వర్లు, చంటి, నాని, నవీన్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో సచివాలయం, గ్రామాల్లో సిట్టింగ్ బల్లల ఏర్పాటు

**దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 20:** గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ తన సొంత నిధులతో పంచాయతీ సచివాలయం మరియు గ్రామాల్లో సిట్టింగ్ బల్లలను ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఒకచోట చేరి మాట్లాడుకునేందుకు, పరస్పర విషయాలు పంచుకునేందుకు ఈ సిట్టింగ్ బల్లలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.అలాగే పంచాయతీ సచివాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు వేచి ఉండే సమయంలో ఇబ్బంది పడకుండా సౌకర్యంగా కూర్చునేందుకు వీలు కల్పించడమే తన ఉద్దేశమని చెప్పారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ బల్లలు ప్రజలకు ఉపయుక్తంగా మారనున్నాయని అభిప్రాయపడ్డారు.

## ప్లాన్ మామూలుగా లేదు: అభిషేక్‌ను పవర్ ప్లేలోనే ఔట్ చేసేందుకు సౌతాఫ్రికా భారీ స్కెచ్..!





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్? సూపర్ 8 రౌండ్?లో భాగంగా ఇండియా, సౌతాఫ్రికా తలపడనున్నాయి. 2026, ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి సెమీస్?కు లైన్ క్లియర్ చేసుకోవాలని ఇరు జట్లు భావిస్తున్నాయి. ఈ క్రమంలో టీమిండియా బలహీనతలపై సౌతాఫ్రికా ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఫామ్?లేమితో సతమతమవుతోన్న టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మను పవర్ ప్లేలోనే ఔట్ చేసేందుకు ప్రొటీస్ జట్టు వ్యూహం పన్నుతోంది. ఈ వరల్డ్ కప్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత యువ ఓపెనర్ అట్టర్ ఫ్లాఫ్ అయ్యాడు. గ్రూప్ స్టేజ్‌లో మూడు మ్యాచులు ఆడి మూడింట్లో డకౌట్ అయ్యి తీవ్రంగా నిరాశ పర్చాడు. ముఖ్యంగా స్పిన్‌ను ఎదుర్కొవడంలో అభి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాడు. మూడు మ్యాచుల్లో స్పిన్ బౌలింగ్‌లోనే ఔట్ కావడం అతడి బలహీనతను బయటపెడుతోంది. ఈ విషయాన్ని గమనించిన దాయాది పాకిస్తాన్ జట్టు ఇదే స్పిన్ వ్యూహంతో అభిషేక్ శర్మను బోల్తా కొట్టించింది.గ్రూప్ దశలో ఇండియా, పాక్ మధ్య జరిగిన హైఓల్టేజ్ పోరులో పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా తొలి ఓవర్లలోనే అభిషేక్‌ను ఔట్ చేశాడు. షాహీన్ అఫ్రీది వంటి ప్రపంచస్థాయి ఫాస్ట్ బౌలర్?ను కూడా పక్కన పెట్టి స్వయంగా సల్మాన్ అఘానే ఫస్ట్ ఓవర్ వేశాడు. ఇందుకు ప్రధాన కారణం అభి స్పిన్?ను ఎదుర్కొవడంలో ఇబ్బంది పడటమే. అనుకున్నట్లుగానే పాకిస్తాన్ ప్లాన్ వర్కౌట్ అయ్యింది. సల్మాన్ అఘా బౌలింగ్‌లో అభి ఫస్ట్ ఓవర్లోనే క్యాచ్ ఔట్ పెవిలియన్ బాట్ పట్టాడు. సూపర్ 8కు ముందు సౌతాఫ్రికా కూడా పాకిస్తాన్ వ్యూహాన్నే అవలంభిస్తున్నట్లు తెలుస్తోంది. అభిషేక్?పై స్పిన్ మంత్రం ప్రయోగించాలని ప్రొటీస్ కెప్టెన్ మార్క్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. సేమ్ సల్మాన్ అఘా మాదిరిగానే తాను స్పిన్ బౌలింగ్ వేసి పవర్ ప్లేలోనే డేంజరస్ అభిషేక్ శర్మను ఔట్ చేయాలని మార్క్రమ్ వ్యూహం

రచించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మార్క్రమ్ ప్రాక్టీస్ సెషన్‌లో లెఫ్టార్మ్ బ్యాటర్లకు స్పిన్ బౌలింగ్ చేస్తూ కనిపించాడు. అభిని క్లీన్ బౌల్డ్ చేసిన నెదర్లాండ్స్ బౌలర్ ఆర్యన్ దత్ బౌలింగ్ శైలిని మార్క్రమ్ తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. మరో సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ కూడా నెట్స్‌లో కఠినంగా శిక్షణ పొందాడు. దీంతో భారత ఓపెనర్లను దెబ్బకొట్టేందుకు స్పిన్ అస్త్రాన్నే ప్రయోగించాలని సౌతాఫ్రికా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# టాపర్స్‌కి ఒక గ్రూప్, రన్నర్స్‌కి మరో గ్రూప్.. ఇదేక్కడి ప్రి-సీడింగ్ మావా అంటూ ట్రోలింగ్







**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్‌లోని సూపర్-8 ఫార్మాట్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రస్తుతం తీవ్ర స్థాయిలో విమర్శలను ఎదుర్కొంటుంది. ప్రీ-సీడింగ్ విధానంతో టోర్నీలో అసమతుల్యత ఏర్పడిందని క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. మరి.. ప్రీ-సీడింగ్ విధానం విషయంలో ఐసీసీపై క్రీడా వర్గాలు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేయడానికి గల ప్రధాన కారణం ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా ఏదైనా టోర్నమెంట్లో గ్రూప్ స్టేజ్ ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన టీమ్స్ ని నెక్స్ట్ రౌండ్ లో కాస్త ఉపశమనం కలిగించేలా సీడింగ్ విధానం అమలు చేస్తుంటారు. ఈసారి మాత్రం ఐసీసీ టీ20 ప్రపంచ కప్-2026 టోర్నమెంట్ ప్రారంభం కాకముందే.. ఏ టీమ్ ఏ గ్రూపులో ఉండాలో ఫిక్స్ చేసేసింది. మెగా టోర్నీ స్టార్ట్ కాకముందే సీడింగ్ చేయడంతో దీన్ని ప్రీ-సీడింగ్ అని పిలుస్తుంటారు. దీని అర్థం ఏంటంటే.. ఒక టీమ్ తన గ్రూపులో మొదటి స్థానంలో నిలిచినా, సెకండ్ ప్లేస్ లో నిలిచినా... ముందుగా అనుకున్న స్లాట్‌లోనే ఉంటుంది. ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. గ్రూప్ స్టేజ్‌లో లీగ్ టాపర్స్ గా నిలిచిన టీమిండియా, వెస్టిండీస్, సౌతాఫ్రికా, జింబాబ్వే టీమ్స్.. సూపర్ 8లో ఒకే గ్రూపులో ఉండగా, మరోవైపు రెండో స్థానంలో నిలిచిన పాక్, శ్రీలంక, న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు ఇంకో దాంట్లో ( గ్రూప్-2) ఉన్నాయి. ఈ విధానమే ప్రస్తుతం క్రికెట్ అభిమానులతో పాటు క్రీడా విశ్లేషకుల నుంచి ఐసీసీ విమర్శలు ఎదుర్కొనేలా చేస్తుంది.

ఈ విధానంతో గ్రూప్ స్టేజ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన 4 టీమ్స్ లో రెండు జట్లు ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అదే సమయంలో గ్రూప్ స్టేజ్‌లో రెండో స్థానంలో ఉన్న రెండు జట్లకు సెమీస్‌కు చేరడం ఈజీ కానుంది. ఇది టాపర్లుగా నిలిచిన టీమ్స్ కు అన్యాయం చేసినట్లేనని.. ప్రతిభను గౌరవించేలా ఐసీసీ నిర్ణయం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సూపర్-8 ఫార్మాట్ విధానంపై వస్తున్న విమర్శలపై ఐసీసీ రియాక్ట్ అయింది. ఈ మెగా టోర్నీని భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.. రవాణా, భద్రత, బ్రాడ్‌కాస్టింగ్ షెడ్యూల్‌కు సంబంధించి ముందుగానే షెడ్యూల్ ప్లాన్ చేసుకోవడం కోసమే ఇలా చేశామని తేల్చి చెప్పింది. వేల సంఖ్యలో ప్రయాణించే ఫ్యాన్స్, మీడియాకు ఇబ్బంది కలగకుండా ఏ జట్టు ఎక్కడ ఆడుతుందో ముందే తెలిస్తే ఈజీగా ఉంటుందని ఐసీసీ ప్రీ-సీడింగ్ విధానాన్ని సమర్థించుకుంది.

## భారత్ సెమీస్‌కి వెళ్లదు..'ఓరే పిచ్చి నా కొడకా!'అంటూ పాక్ మాజీ క్రికెటర్‌పై నెటిజన్స్ ఫైర్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా రేపటి నుంచి జరిగే సూపర్--8 దశలో జరిగే ప్రతి మ్యాచ్ 'డూ ఆర్ డై' లాంటిదే. సెమీఫైనల్స్ టార్గెట్ గా ఎనిమిది జట్లు బరిలోకి దిగుతున్నాయి. సూపర్--8 దశ ప్రారంభానికి ముందే పాకిస్తాన్ మాజీ పేసర్ మహ్మద్ అమీర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ సెమీఫైనల్స్‌కి చేరదని స్పష్టం చేశాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ తప్ప భారత్ బ్యాటింగ్ అంతగా నిలకడగా కనిపించలేదనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఒత్తిడి తట్టుకోలేక భారత బ్యాటింగ్ కూలిపోతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించాడు. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు చాలా బలంగా ఉన్నాయి.. ఈ రెండు టీమ్స్ ఏ జట్టునైనా ఓడించే సత్తా ఉందని పేర్కొన్నాడు.

పాకిస్తాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అమీర్ వ్యాఖ్యలపై నెటిజన్లు స్పందిస్తూ, దాయాది దేశం నిరంతరం భారత్‌పై అక్కసు వెల్లగక్కడం తప్ప మరో పని లేదని మండిపడ్డారు. 'ఓరే పిచ్చి నా కొడకా!'అమీరు.. ముందు నీ పి(పా) కిస్తాన్ ని న్యూజిలాండ్ తో జరిగే మ్యాచ్ లో గెలవమని చెప్పుపో అంటూ సూచనలు చేస్తున్నారు. మరోసారి టీమిండియాపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా స్పందిస్తామని నెటిజన్లు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

భారత్ ఇప్పటి వరకు లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో అన్ని గెలిచింది. సూపర్--8లో చిన్న తప్పు జరిగిన కూడా భారీ మూల్యం చెల్లించాల్సిందే. దక్షిణాఫ్రికా దూకుడుతో పాటు క్రమశిక్షణతో ఆడుతోంది. వెస్టిండీస్ పవర్ హిట్టింగ్‌తో చాలా ప్రమాదకరంగా ముందుకు వెళ్తుండగా.. జింబాబ్వే కూడా పెద్ద జట్లకు తామేమి తక్కువ కాదని ఇప్పటికే ఆసీస్, శ్రీలంక జట్లను ఓడించి చూపించింది. భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కొద్దిగా తడబడినా కూడా, ప్రత్యర్థి టీమ్స్ వెంటనే దాన్ని ఉపయోగించుకుంటున్నాయి. భారత్ సూపర్--8 ప్రయాణం ఫిబ్రవరి 22వ తేదీన అహ్మదాబాద్‌లో నరేంద్ర మోడీ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అనంతరం ఫిబ్రవరి 26న చెన్నైలో జింబాబ్వేతో, మార్చి 1వ తేదీన కోల్‌కతాలో వెస్టిండీస్‌తో తమ గ్రూప్--1లోని చివరి మ్యాచ్ ఆడుతుంది. ఈ నాలుగు మ్యాచులలో సెమీఫైనల్ చేరాలంటే కనీసం రెండు విజయాలు అవసరం.. కాగితంపై ఈజీగా కనిపించినా.. వాస్తవంగా ప్రతి మ్యాచ్ నాకౌట్‌లాంటిదే.సూపర్--8 గ్రూపులు ఖరారు

గ్రూప్--1: భారత్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్

గ్రూప్--2 శ్రీలంక, పాకిస్తాన్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్

# రప్పాడించేస్తోన్న కీర్తి సురేష్!




**ది బ్లఫ్ ప్రెస్ టూర్‌లో ప్రియాంక చోప్రా టోన్ సెట్ చేసింది**

టాలీవుడ్ లో కీర్తి సురేష్ జర్నీ ఎలా ప్రారంభమై ఎలాంటి టర్నింగ్ లు తీసుకుందో చెప్పాల్సిన పనిలేదు. -మహానటి- తర్వాత కెరీర్ ఒకలా సాగుతుందనుకుంటే? అందుకు భిన్నంగా ప్రయాణం మందుకు సాగింది. కేవలం డీసెంట్ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరవ్వాలనుకున్న అమ్మడి స్ట్రాటజీ కొంత వరకూ వర్కౌట్ అయింది. కానీ ఇలాగే కొనసాగితే మొదటికే ముప్పు వస్తుందని భావించిన అమ్మడు ఒక్కసారిగా ట్రాక్ మార్చేసింది. వడి వడిగా గ్లామర్ పాత్రల వైపు అడుగులు వేసింది. అదే సమయంలో వివాహం అవ్వడం కలిసొచ్చింది. అప్పటికే పెళ్లైన భామలకు ఇండస్ట్రీలో డిమాండ్ ఏర్పడటంతో? కీర్తి సురేష్ కి కూడా అవకాశాలు మెరుగు పడ్డాయి.మునుపటి కంటే కొత్త అవకాశాలు అందుకోవడంలో వేగం పుంజుకుంది. 2024 లో నాలుగు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. అటుపై ఏడాది రెండు సినిమాలతో అలరించింది. ఇదే సమయంలో బాలీవుడ్ ఎంట్రీ కూడా జరిగిపోయింది. అయితే డెబ్యూ అక్కడ ఆశించిన ఫలితాలు సాధించలేదు. అలాగని నటించిన సినిమాలన్నీ విజయం సాధించాయా? అంటే అదీ జరగలేదు. తన పాత్ర వరకూ న్యాయం చేసినా ఫైనల్ ఔట్ పుట్ ప్రేక్షకుల్ని నిరాశ పరిచింది. ఇందులో కీర్తి తప్పిందం ఎక్కడా కనిపించలేదు. తాజాగా అమ్మడి కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లు కనిపిస్తున్నాయి.



ప్రస్తుతం తమిళ్ లో -కన్నెవేడి- అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో -తొట్టమ్- అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. తెలుగులో -రౌడీ జనార్దన- తోనూ బిజీగా ఉంది. ఇవి గాక వెంకటేష్ హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రంలోనూ ఈ భామనే హీరోయిన్ గా పరిశీలిస్తున్నారు. ఇంత వరకూ ఈ జోడీ వెండి తెరపై కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఆజోడీపై ఆసక్తి నెలకొంది. అలాగే -మహేంద్రగిరి వానర-లోనూ అతిథి పాత్రలో నటిస్తోంది. తాజాగా కోలీవుడ్ లో మరో రెండు ప్రాజెక్ట్ లకు సైన్ చేసినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.అలాగే హిందీలో కూడా ఓ సినిమాకు కమిట్ అయిందని ప్రచారం జరుగుతోంది. మాలీవుడ్ లో కూడా ఓ సీనియర్ స్టార్ కు జోడీగా నటిస్తుందని వార్తలొస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి అధికారికంగా విషయం వెల్లడి కావాల్సి ఉంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో కీర్తి సురేష్ ఇంత బిజీ గా మారుతుందని తాను కూడా ఊహించి ఉండదు. అమ్మడికి వెంకటేష్ ప్రాజెక్ట్ కీలకమైంది. ఇందులో వెంకీకి జోడీగా సెట్ అయితే గనుక మిగతా సీనియర్ హీరోల సరసన ఛాన్సులు అందుకో వడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే చిరంజీవి, రజనీకాంత్ లాంటి స్టార్స్ చిత్రాల్లో కీలక పాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

**రాశి సింగ్ మోనోక్రోమ్ మ్యాజిక్**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com